హైదరాబాద్ వార్త



### పోకిరీల భరతం పట్టిన

# షి టీమ్స్

### నగరంలో 39మంది అరెస్టు



హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త : అమ్మాయిలను వేధిస్తున్న పోకిరీల పనిపట్టారు షీ టీమ్స్. నగరంలో పలుచోట్ల కొందరు పోకిరీలు అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, వారిని మాటలతో చేతలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పోకిరీల వేధింపులపై సమాచారం అందుకున్న షీ టీమ్స్ వారి భరతం పట్టారు. మహిళలపై వేధింపులకు పాల్పడుతున్న 39 మందిని షీ టీమ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నాంపల్లిలోని నుమాయిష్ ఎగ్జిబిషన్, చార్మినార్, అఫ్జల్‌గంజ్ బస్టాప్, పరేడ్ గ్రౌండ్, పీపుల్స్ ప్లాజా తదితర ప్రాంతాలలోని పలు రద్దీ ప్రాంతాల్లో మహిళలతో అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న నిందితులు పట్టుబడ్డారు. పట్టుబడిన 39మంది నిందితుల్లో 10మందికి మూడు రోజుల జైలు శిక్ష, రూ.250లు జరిమానా విధించారు. మిగతా ముగ్గురిని హెచ్చరించి వదిలేశారు. 26 కేసుల్లో నిందితులు మేజిస్ట్రేట్ ఎదుట హాజరుకావాల్సి ఉంది. షీ టీమ్స్ పోలీసులు మఫ్టీలో పనిచేస్తాయి. నగరంలో సురక్షితమైన వాతావరణాన్ని నెలకొల్పడానికి తరచుగా రద్దీగా ఉండే మహిళలను వేధించడం, లేదా ఆటపట్టించే ప్రదేశాలలో ఈ బృందాలు పెట్రోలింగ్ నిర్వహిస్తాయి. ఈ రకమైన వేధింపులు లేదా ఆటపట్టింపులు కనిపించినప్పుడు, పోకిరీలను వీడియో సాక్ష్యాలను ఉపయోగించి అరెస్టు చేస్తారు. నేరస్థులపై కేసులు నమోదు చేస్తారు. వేధింపులు లేదా ఈవ్ టీజింగ్‌పై ఫిర్యాదులుంటే పోలీసులను వాట్సాప్‌లో 9490616555 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని పోలీసులు ప్రజలను కోరారు.

### బంజారాహిల్స్‌లో అగ్నిప్రమాదం మూడు కార్లు దగ్ధం

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: బంజారాహిల్స్‌లో శనివారం భారీ రోడ్డుప్రమాదం జరిగింది. రోడ్‌నెంబర్ 4లోని ఓ ప్రైవేట్‌హోటల్ పార్కింగ్ ప్లేస్‌లో మూడు కార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనపై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు . ఈసందర్భంగా ఫైర్‌ఇన్‌స్పెక్టర్ సాయి మాట్లాడుతూ రోడ్ నెంబర్ 4లోని సరితా రెసిడెన్సీ వద్ద అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం అందించదని వెంటనే 2ఫైర్ ఇంజన్లతో సిబ్బంది, డిఆర్‌ఎఫ్‌టీం ఘటనా స్థలానికి చేరుకున్నామన్నారు.

# వ్యయమెంత?

## ఫ్రీ కరెంట్ హామీకి ఎంతమంది అర్హులు?

## తరచూ విద్యుత్ కట్ చేస్తున్న సిబ్బంది

ప్రతి నెల 200 యూనిట్ల గృహావసర కరెంటు ఉచితంగా సరఫరా చేస్తామన్న గ్యారంటీ హామీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఈ హామీ అమలు వల్ల ఎంత ఆర్థిక భారం పడుతుందనే లెక్కలపై విద్యుత్తు పంపిణి సంస్థ (డిస్కం)లను ఆరాతీసింది. ప్రతి నెల కరెంటు బిల్లులపై విద్యుత్ పంపిణీ సంస్థలకు సుమారు రూ.350 కోట్ల ఆదాయం వస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.05 కోట్ల ఇళ్లకు కరెంటు ఉచితంగా ఇస్తే ఈ సొమ్మంతా డిస్కంలకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఒక యూనిట్ కరెంటు సరఫరా నిమిత్తం సగటు వ్యయం రూ.7.07పైసలు అవుతుంది. 200 యూనిట్లు వినియోగించేవారికి ప్రస్తుతం సగటు వ్యయం కంటే తక్కువ ఛార్జీలే వసూలు చేస్తున్నారు.ప్రస్తుత వినియోగాన్ని బట్టి ఏడాదికి సుమారు రూ.4,200 కోట్ల వరకు డిస్కంలకు ప్రభుత్వం చెల్లిస్తేనే ఫ్రీ కరెంట్ సరఫరా సాధ్యమని ప్రాథమిక అంచనా. కొత్త బడ్జెట్‌లో ఈ పథకానికి కేటాయించే నిధులను బట్టి ఏరకంగా ఇస్తారనే అంశంపై స్పష్టత వస్తుంది.



హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త : నగరవ్యాప్తంగా కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. తరచూ కరెంట్ కోతలతో జనం సతమతం అవుతున్నారు. కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. పలుచోట్ల అంతరాయానికి చెట్ల కొమ్మల తొలగింపు కారణమని చెబుతున్నారు. రాబోయే వేసవి కాలం దృష్ట్యా మరమ్మతుల పనుల్లో భాగంగా ప్రతి రోజూ 2 గంటల పాటు కోతలను అమలు చేస్తున్నారు. అయితే రెండు గంటలకు మించి కరెంటు పోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గంటల పాటు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారు. స్థానిక ఎలక్ట్రిసిటీ ఎఇ, లైన్‌మెన్‌లకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, కొంతమంది అధికారులు అసలు ఫోన్ కూడా ఎత్తకపోవడాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చలికాలంలోనే విద్యుత్ కోతలు ఉంటుండడంతో ఇక రాబోయే వేసవిలో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తు న్నారు. జంటనగరాల్లో 11 కేవీ సామర్థ్యం కలిగిన 2400 ఫీడర్లున్నాయని.. ప్రతి ఏడాది నవంబరు, డిసెంబర్‌లలో మరమ్మతులు చేపట్టే వారని.. ఎన్నికల కారణంగా జనవరిలో మరమ్మతులు కొనసాగుతున్నా యని అధికారులు చెప్పారు. ప్రతిరోజు 100 ఫీడర్స్ పరిధిలో కేవలం రెండు గంటలలోపు మాత్రమే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.







## ఆకట్టుకున్న వింగ్స్ ఇండియా షో



వింగ్స్ ఇండియా 2024 ఏవియేషన్ శనివారం సందడిగా కొనసాగింది. మూడో రోజైన శనివారం సాధారణ సందర్శకులను ప్రదర్శనకు అనుమతించడంతో బేగంపేట్ విమానాశ్రయం కిటకిటలాడింది. పిల్లలు, పెద్దలు ఉద్యోగులతో పాటు దూర ప్రాంతాలకు చెందినవారు, ఏరోనాటికల్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విమానయాన ప్రదర్శనను వీక్షించారు. సుమారు 10వేల మందికి పైగా సందర్శకులు ప్రదర్శనను వీక్షించారు. వ్యాపారవేత్తలు, వారి కుటుంబ సభ్యులు, విమానాశ్రయ సిబ్బంది, పోలీసు ఉన్నతాధికారులు, ప్రముఖులు కూడా ఉత్సాహంగా ప్రదర్శనకు హాజరయ్యారు.





# గాంధీ ఆస్పత్రికి ఏ రోగులు ఎప్పుడు రావాలి

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ ఆస్పత్రిగా తీర్చిదిద్దుతున్నారు. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు రోగులు రావాలంటేనే జంకే పరిస్థితి ఉండేది. అప్పట్లో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా వారివారి దవాఖానల్లో చికిత్స పొందిన అనంతరం ఇక ప్రాణాలు నిలిచే పరిస్థితిలేక విషమించిన అనంతరమే రోగిని గాంధీఆస్పత్రికి తీసుకువెళ్లండని రోగి బంధువులకు సూచించేవారు. రోగి గాంధీఆస్పత్రిలో చేరిన తరువాత కొద్ది సమయానికే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి చూశాము. ఏ ప్రభుత్వ ఆస్పత్రి అయినా, గాంధీ ఆస్పత్రి అయినా వాటిలో చేరితే ప్రాణాలు కోల్పోతామనే భయం నెలకొని ఉండేది. అందుకే ప్రభుత్వ ఆస్పత్రులలో చికిత్స పొందాలంటే ప్రాణాలు వదులుకోవాల్సిందే అని రోగులకు నమ్మకం ఉండేది. అందుకే ఏ చిన్నరోగం వచ్చినా చాలావరకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించేవారు. లక్షలకు లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకునేవారు. అవసరమైతే ఉన్న ఆస్తులను అమ్ముకొని ప్రాణాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించేవారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గాంధీ ఆస్పత్రిలో చేరితే ఎలాగైనా ప్రాణాలు దక్కుతాయనే నమ్మకం పెరిగింది. కార్పొరేట్ ఆస్పత్రులలో చేరి ఆస్తులు పోగొట్టుకునే కంటే గాంధీ ఆస్పత్రిలో చేరితే పైసా ఖర్చులేకుండా ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావచ్చనే నమ్మకం రోగుల్లో పెరిగింది. ఇందుకు అనుగుణంగానే సికింద్రాబాద్ గాంధీఆస్పత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయి. అత్యంత నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరిక రాలు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్ వైద్యశాలల్లో లేని వైద్య పరికాలు కూడా ఇప్పుడు సికింద్రా బాద్ గాంధీ ఆస్పత్రిలో సమకూర్చుకున్నారు. కార్పొరేట్ ఆస్పత్రులలో కూడా నయంకాని కేసులను గాంధీఆస్పత్రిలో నయంచేసి రోగులను ఆరోగ్యంగా ఇంటికి పంపుతున్నారు. రోగులు కాన్షియస్‌లో ఉండగానే ఎలాంటి మత్తుమందు ఇవ్వకుండానే శస్త్ర చికిత్సలు అందించే స్థాయికి గాంధీఆస్పత్రి అభివృద్ధి చెందింది.

| | | |
|---|---|---|
| జనరల్ మెడిసిన్ | .... | ప్రతిరోజు ( 6యూనిట్‌లు) |
| డెంటల్ సర్జరీ | ..... | ప్రతిరోజు |
| ఆర్థోపెడిక్ సర్జరీ | .... | ప్రతిరోజు |
| పిజియో థెరఫీ | .... | ప్రతిరోజు |
| డెర్మటాలజీ | .... | ప్రతిరోజు |
| ఆప్తమాలజీ | .... | ప్రతిరోజు |
| టీబీ | .... | ప్రతిరోజు |
| ఫ్యామిలీ ప్లానింగ్ | .... | ప్రతిరోజు |
| జనరల్ సర్జరీ | .... | ప్రతిరోజు |
| న్యూరో సర్జరీ | .... | సోమ, శుక్రవారాలు |
| గ్యాస్ట్రో ఎంట్రాలజీ | .... | బుధ, శనివారాలు |
| న్యూరాలజీ | .... | మంగళ, గురువారాలు |
| నెఫ్రాలజీ | .... | బుధ, శనివారాలు |
| పీడియాట్రిక్ సర్జరీ | .... | గురు, శుక్రవారాలు |
| ప్లాస్టిక్ సర్జరీ | .... | సోమ, గురువారాలు |
| లెప్రసీ | .... | సోమ, బుధ, శుక్రవారాలు |
| ఎంక్రినాలజీ, డైటీషన్ | .... | గురు, శుక్రవారాలు |
| కార్డియో థొరాసిస్ సర్జరీ | .... | మంగళ, గురువారాలు |
| కార్డియాలజీ | .... | సోమ, మంగళ, గురు, శుక్రవారాలు |
| ఉ.11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు | | |
| యూరాలజీ | .... | సోమ, మంగళ, గురు, శుక్రవారాలు ( 2 యూనిట్‌లు) |
| ఈఎన్‌టీ | .... | సోమ, మంగళ, గురు, శుక్రవారాలు |
| పీడియాట్రిక్ మెడిసిన్ | .... | సోమ, శుక్రవారాలు ( 2 యూనిట్‌లు) |
| గైనిక్ | .... | సోమవారం నుంచి శుక్రవారం వరకు ( 5యూనిట్‌లు) |



**గాంధీ ఆస్పత్రిలో రోజువారీగా అందే వైద్య సేవల వివరాలు**

ఉదయం 8.30 గంటల నుండి 11గంటల వరకు పేషేంట్లకు ఓట్‌పేషెంట్ విభాగంలో రిజిస్ట్రేషన్లు ఉంటాయి. అనంతరం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు డాక్టర్‌లు రోగులకు వైద్య సేవలు అందిస్తారు.

### ఒయూలో గుండె పోటుతో విద్యార్థి మృతి



మృతి చెందిన చిరంజీవి(ఫైల్)

తార్నాక, జనవరి 20 ప్రభాత వార్త: ఉస్మానియా యూనివర్సిటీ హాస్టల్లో విషాదం చోటు చేసుకుంది. పోటీ పరీక్షలకు ప్రిపేర్ ఆవుతున్న ఓ నాన్ బోర్డర్ గుండెపోటుతో రాత్రి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లా నూతన్ కల్ మండలం సాయిగౌరారం గ్రామానికి చెందిన చిరంజీవి (38) ఓ.యూ కామర్స్ కాలేజ్‌లో ఎంకాం పూర్తి చేశాడు. యూనివర్సిటీలోని డి బ్లాక్ హాస్టల్ రూం నెం.76లో నాన్ బోర్డర్‌గా ఉంటూ ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. ఈ క్రమంలో రాత్రి హాస్టల్లో ఉన్న చిరంజీవికి అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో తోటి విధ్యార్థులు అతనిని హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే అయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### కోల్‌కతా యువతులతో వ్యభిచార ముఠా అరెస్టు

**అంతరాష్ట్ర సెక్స్ రాకెట్ నడుపుతున్న అఖిల్ పహిల్వాన్**

**పైకేమో సోషల్ సర్వీస్ అని బిల్డప్**

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త : సోషల్ సర్వీస్ చేస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో కలరింగ్. కానీ అసలు చేసేది గలీజు దందా. అఖిల్ పహిల్వాన్ అనే పేరు నగరంలో ఉండే చాలా మందికి పరిచయం. బోనాల జాతర సందర్భంగా ఇతగాడు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. తొట్టెల ఊరేగింపు అప్పుడు చిన్నా చితక సినిమావాళ్లను పిలిచి హడావిడి చేస్తుంటాడు. తాజాగా ఈ పహిల్వాన్ ఆధ్వర్యంలోనే జరుగుతున్న గలీజు దందా బయటకు వెలుగుచూసింది. సౌత్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అబిడ్స్‌లో తనిఖీలు చేయగా..హోటల్లో వ్యబిచారం చేస్తున్న ముఠా పట్టుబడిన విషయం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో లోతైన విచారణ చేయగా అఖిల్ పహిల్వాన్ పేరు తెరపైకి వచ్చింది. రామ్‌నగర్ అఖిల్ పహిల్వాన్ నేతృత్వంలో ఈ వ్యభిచారం చేస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నగరంలోని అబిడ్స్‌లో హైటెక్ సెక్స్ రాకెట్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. అబిడ్స్ ఫార్చ్యూన్ హోటల్లో సలువడి అఖిల్ పహిల్వాన్ ఆధ్వర్యంలో ఈ వ్యభిచారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. 16 మంది వెస్ట్ బెంగాల్ అమ్మాయిలను ఫార్చ్యూన్ హోటల్లో 25 రోజులుగా వ్యభిచారం చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎలాంటి ప్రూఫ్స్ లేకుండా 25 రోజులుగా అమ్మాయిలు హోటల్లో ఉంటున్నారు.ఫార్చ్యూన్ హోటల్‌లో 25 రూములలో 16 రూములను వ్యభిచారం కోసం ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. టాస్క్‌పోర్స్ తనిఖీల్లో 16 మంది అమ్మాయిలను ఆరుగురు కస్టమర్లను ఇద్దరు ఆర్గనైజర్లను పోలీసులు పట్టుకున్నారు. 22 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అకిల్ పహిల్వాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల విచారణలో కొత్త విషయాలు బయటకొస్తున్నాయి. అఖిల్ పహిల్వాన్‌కు సినీ ప్రముఖులకు అమ్మాయిలను సప్లై చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అఖిలేష్ పూర్వ ట్రాక్ రికార్డును పోలీసులు బయటకు తీశారు. అఖిలేష్ మొబైల్ ఫోన్లో జాతీయ, అంతర్జాతీయ వ్యభిచారం ముఠా నిర్వాహకుల ఫోన్ నెంబర్లు ఉన్నట్లు గుర్తించారు.ఈ కేసులో సలువడి అఖిలేష్, పక్కల రఘుపతి, అభిషేక్ బాటి, కేశవ్ వ్యాస్, అబ్దుల్ ఖలీద్, సంతోష్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

### మణికొండ మున్సిపల్ ఛైర్మన్‌పై

# అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు

- జిల్లా అదనపు కలెక్టర్‌కు నోటీసు ఇచ్చినట్లు ప్రచారం
- గండిపేట మండలంలో అవిశ్వాసలపైనే జోరుగా సాగుతున్న చర్చ

మున్సిపాలిటీలలో అవిశ్వాస తీర్మాణాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూనే ఉంది. ఈ నెల 13.వ,తేదీన బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్‌పై బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపికి చెందిన 16 మంది కార్పోరేటర్లు అవిశ్వాస నోటీసును ఏకంగా జిల్లా కలెక్టర్ శశాంకకు అందజేశారు. అప్పటి నుంచి వారంతా క్యాంపులోకి వెళ్లారు. ఎప్పుడు బల నిరూపణ కోసం తేదీని ప్రకటిస్తే అప్పుడు నేరుగా క్యాంపు నుంచి వచ్చి కొత్త మేయర్‌ను ఎన్నుకునేందుకు సిద్దంగా ఉన్నారు. స్వయంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ బండ్లగూడ కార్పోరేషన్‌పై అవిశ్వాసంను ఉపసంహరించుకోవాలని కార్పోరేటర్లకు సూచించినా వారు ఖాతరు చేయడం లేదు. దీంతో ఎమ్మెల్యే సైతం సదరు కార్పోరేటర్ల తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. ఈ తతంగం ఇంకా కొనసాగుతూనే ఉంది.



మణికొండ మున్సిపల్ కార్యాలయం

నార్సింగి, జనవరి 20 ప్రభాతవార్త : మణికొండ మున్సిపల్ ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్‌పై కూడా అవిశ్వాసం పెటినట్లు సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలకు చెందిన 12.మంది కౌన్సిలర్లు సంతకాలు చేసిన అవిశ్వాస నోటీసును ఇద్దరు కౌన్సిలర్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు అందజేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్‌ను వివరణ అడిగితే, అవిశ్వాసం పెట్టిన్లు ప్రచారం జరుగుతున్న మాట వాస్తవమే కానీ, నాకు అధికారికంగా ఉన్నతాధికారుల నుంచి గాని, కౌన్సిలర్ల నుంచి గాని ఎలాంటి లెటర్ అందలేదన్నారు. ఈ విషయంను దృవీకరించుకునేందుకు పలువురు బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ కౌన్సిలర్లకు ఫోన్ చేసినా వారు స్పందించడం లేదు. 20.మంది ఉన్న మణికొండ మున్సిపాలిటీలో ఒక స్వతంత్ర్య అభ్యర్థి గెలువగా, 5.గురు బిఆర్ఎస్, 6.గురు బిజెపి, 8.మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలుపొందారు. దేశ వ్యాప్తంగా బద్ద శత్రువులుగా ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం కలిసి పోయాయి. కాంగ్రెస్ చైర్మన్ గిరిని తీసుకోగా, బిజెపి వైస్ ఛైర్మన్ గిరిని తీసుకొని పాలక వర్గంను ఏర్పాటు చేశాయి. ఇప్పుడు వీరిలో 12.మంది కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా అవిశ్వాస నోటీసుపై సంతకాలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. అధికారికంగా ఇంకా దృవీకరించబడలేదు. ఇక్కడ బిఆర్ఎస్ సీనియర్ నేత ఛైర్మన్ కుర్చీపై కన్నేసి, ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. నార్సింగి మున్సిపాలిటీలో సైతం ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం అందుతుంది. బండ్లగూడ కార్పోరేషన్ పరిధిలో వచ్చే వారంలో బల నిరూపణ చేసే అవకాశం కనిపిస్తుంది. అవిశ్వాస నోటీసులో పెట్టిన సంతకాలు కార్పోరేటర్లవేనా? కావా? అన్న విషయంను జిల్లా అధికారులు విచారణ జరిపించారు. సంతకాలు కార్పోరేటర్లవే అని దృవీకరించుకున్నారు. ఇక బల నిరూపణ తేదీని ప్రకటించి, కార్పోరేటర్లకు నోటీసులు జారీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

అవిశ్వాసం పెట్టిన కార్పోరేటర్ల ఐక్యతను పరిశీలిస్తుంటే బల నిరూపణలో నెగ్గేలా కనిపిస్తున్నారు. అవిశ్వాసం ఎలాగైనా వీగిపోయేలా చేసేందుకు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, మేయర్ మహేందర్‌గౌడ్‌లు వ్యూహాలు పన్ను తున్నారు. గండిపేట మండలంలో ఇప్పుడు అవిశ్వా సాలపైనే జోరుగా చర్చ జరుగుతుంది. కేవలం 9.నెలల సమయానికి ఎందుకు అవిశ్వాసాలు పెడుతున్నారు? సమిష్టిగా ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండని వయోజనులు, పుర ప్రముఖులు, విద్యావంతులు సూచిస్తున్నారు.

### తల్లీ బిడ్డల అదృశ్యం



అల్వాల్, జనవరి 20 ప్రభాతవార్త: తల్లీ బిడ్డలు అదృశ్యమైన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరి గింది. ఘటనకు సంబంధించి పోలీసులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ వెస్ట్ వెంకటాపురం దినకర్ నగరలో భార్య భర్తలు మల్లేష్, రేఖ(23) దంపతులు 16 నెలల బాలుడు ఇవాన్ శివతో నివాసం ఉంటున్నారు. మల్లేష్ పెస్ట్ కంట్రోల్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. గత నెల 17వ తేదీన భార్య భర్తలు మద్య స్వల్ప తగాదా నేపద్యంలో మల్లేష్ భార్యపై చేయి

మిగతా సిటీ 3వ పేజీలో

### తెలుగు సాహిత్యంలో సృజన శీలత ప్రతిబింబింపజేయాలి

సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు



3లో పునాసను ఆవిష్కరిస్తున్న మంత్రి కృష్ణారావు, శైలజ,మామిడిహరికృష్ణ

## సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి: వడ్డేపల్లి రాజేశ్వరరావు



వడ్డేపల్లి రాజేశ్వరరావు సన్మానిస్తున్న నూతన కార్యవర్గం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 20, ప్రభాతవార్త: సంక్షేమ సంఘాల నిర్వాహకులు స్థానికంగా జరిగే అభివృద్ధి విషయంలో దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు సూచించారు. వివేకానందనగర్‌లో వడ్డేపల్లి రాజేశ్వరరావు స్వగృహంలో ఫతేనగర్ శివాలయం హట్స్ నూతన కార్యవర్గం సభ్యులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరారవును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు రాజేశ్వరారవుని శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని వడ్డేపల్లి రాజేశ్వరరావు సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నర్సింహులు, సెక్రటరీ కుర్మయ్య, ఉపాధ్యక్షులు కృష్ణ, నర్సింహులు, బిజెపి నియోజకవర్గ ఓబీసీ కో కన్వీనర్ సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల రామునికి వెండి మొలతాడు, బంగారు కాళ్ల కడియాలు



మొలతాడు, కడియాలు చూపుతున్న ప్రతినిధులు

అల్వాల్, జనవరి 20 ప్రభాతవార్త: ఆయోధ్య బాల రామునికి వెండి మొలతాడు, బంగారు కాళ్ళ కడియాలు రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ ప్రధానం చేయనున్నది. శనివారం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర ఆలయంలో బాల రామునికి అందించనున్న వస్తువులను ప్రతినిధులు చూపడం జరిగింది. బాలాజీ ఆలయంలో వస్తువులకు పూజలు చేశారు. ఆదివారం నగరం నుంచి బయలు దేరి ఆయోధ్యలో రాములు వారికి సమర్పిస్తామని ట్రస్ట్ నిర్వాహకురాలు అలివేలు వాణి తెలిపారు. ఐదు శతాబ్దాలు కల నెరవేనున్న నేపథ్యంలో ఉడతా భక్తి తనకు చేతనైన విధంగా శ్రీరాములు వారికి నగలు చేయించినట్లు తెలిపారు.

## గణేష్ దేవాలయంలో స్వచ్ఛ అభియాన్



సికింద్రాబాద్ గణేష్ దేవాలంయలో స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బిజెపి నేతలు పిట్ల నాగేశ్, భగవంత్ రావ్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త: భాగ్య నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని శ్రీ గణేష్ దేవాలయంలో స్వచ్ఛ మందిర్ అభి యాన్‌లో భాగంగా అలయంలోని దేవాలయాలను, ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేశారు. బిజెపి నేత పిట్ల నాగేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి డాక్టర్ భగవంత్‌రావ్, ఉపాధ్యక్షులు కరోడీమాల్, ప్రతినిధులు రాహుల్ స్వాగత్, అడ్వకేట్ శశిధర్, సురేశ్,రవింద్రనాథ్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ జెండా దిమ్మె పునర్నిర్మాణాన్ని అడ్డుకుంటున్న సూపరింటెండెంట్

యూనియన్ నాయకులు చారి

నాచారం, జనవరి 20 ప్రభాతవార్త: నాచారం ఇఎస్ఐ ఆసుపత్రి ఆవరణలో ఐఎన్‌టీయూసీ జెండా దిమ్మె పునర్నిర్మాణాన్ని సూపరింటెండెంట్ అడ్డుకోవడం దారుణమని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) యూనియన్ అధ్యక్షుడు పి.నగేష్ చారి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన నాచారం ఇఎస్ఐ ఆసుపత్రి ఆవరణంలో శనివారం మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తమ యూనియన్ జెండా దిమ్మె ఇక్కడ ఉందని ఇటీవల పక్కనే ఉన్న చెట్లు ఏపుగా పెరుగడంతో వేర్లు భూమిలోకి వెళ్లాయని దీంతో దిమ్మె కూలిపోయిందని అందుకోసమే తాము పక్కనే దిమ్మెను కడుతున్నామని చెప్పారు. దిమ్మెను కట్టిన సమయంలో సూపరెండెంట్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని రంగులు వేసే సమయంలో సెక్యూరిటీ వారు వచ్చి తమ దిమ్మెకు రంగులు వేయవద్దని హెచ్చరిస్తున్నారని చెప్పారు. ఇదే ప్రాంతంలో పలు యూనియల్ల దిమ్మెలున్నాయని వారికి లేని అభ్యంతరం తమకు మాత్రమే ఎందుకని ప్రశ్నించారు. తమ కాంగ్రెస్ పార్టీకి అనుభందమైన ఐఎన్‌టీయూసీ దిమ్మెను అడ్డుకో వడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జెండా దిమ్మెకు రంగులు వేసుకోవడానికి అనుమతి నివ్వాలని కోరారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలి

భారత్ నేషనలిస్ట్ ఫోరం వ్యవస్థాపకులు రాజు కొత్తకోట



నిరసన తెలుపుతున్న భారత్ నేషనలిస్ట్ ఫోరం నాయకులు

ముషీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: దేవాలయాలలో పెరిగిపోతున్న దోపిడీని అరికట్టాలంటే తక్షణమే దేవాదాయ ధర్మాదాయ శాఖను రద్దు చేయాలని భారత్ నేషనలిస్ట్ ఫోరం వ్యవస్థాపకులు రాజు కొత్తకోట డిమాండ్ చేశారు. శనివారం భారత్ నేషనలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్ లో ఎండోమెంట్ చట్టాన్ని రద్దు చేయాలని, సనాతన ట్రస్టును ఏర్పాటుచేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి రాజు మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు సంబంధించిన భూములు రక్షించబడాలంటే దేవాలదాయ శాఖను రద్దు చేయటమే మార్గమని స్పష్టం చేశారు. ఫోరం అధ్యక్షులు రాంబాబు ధ్యాస మాట్లాడుతూ హిందూ సాంస్కృతిక కేంద్రాలైన దేవాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి వంశీకృష్ణ, నాయకులు మల్లికార్జున్, మాతా శివపార్వతి పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్, జనవరి 20 ప్రభాతవార్తః ఆయోధ్యలో ఈనెల 22న జరిగే శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగున్న సందర్భంగా సీతాఫల్‌మండి నామాలగుండులోని శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరుపనున్నట్లు ఆలయ మాజీ చైర్మన్ కాచం రాము తెలిపారు. ఇదుకు సంబంధించిన గోడపత్రికను శనివారం ఆలయంలోని హనుమాన్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాచం రాము మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రాణత్రిష్ట జరిగే కార్యాక్రమం అత్యంత భక్తిశ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. సోమవారం సాయంత్రం 6ః30గంటలకు ఆలయంలో హనుమాన్ చాలీసా, శ్రీరామ తారక మంత్ర పఠనము, అనంతరం హనుమాన్ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారికి మహాహారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో నిర్వాహకులు మనీష్‌రాజ్, మహదేవన్ రవి, సాయికుమార్ యాదవ్, నవీన్ డీజే తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్ ముదిరాజ్,బుచ్చిరెడ్డి

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: 22న జరిగే అయోధ్యవేడుకలను విజయవంతం చేయాలని కరసేవకులు, రామభక్తులు చింతల శ్రీనివవాస్ ముదిరాజ్, నాయిని బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం అంబర్‌పేట్ జైస్వాల్ గార్డెన్‌లోని సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1990 సంవత్సరంలో జరిగిన కరసేవలో ప్రాణాలకు తెగించి 11రోజులపాటు జైలుజీవితం గడపడం జరిగిందన్నారు. శ్రీరాముడి గుడినిర్మాణం కోసం ఎంతోమంది కరసేవకులు బలిదానాల తర్వాత అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరగుతుందన్నారు. కావున యావత్ దేశమే కాకుండా ప్రపంచంలోని హిందువులందరూ ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించాలన్నారు. అలాగే సాయంకాలం ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఐదుదీపాలను వెలిగించి దీపావళిలా పండగను చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పైలాన్‌కు మరమత్తులు చేయాలి

మెహిదీపట్నం, జనవరి 20, ప్రభాతవార్త : నానల్‌నగర్‌లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పైలాన్‌కు మరమత్తులు చేయాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఏ-బ్లాక్ అధ్యక్షులు కూరాకుల క్రిష్ణ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూరాకుల క్రిష్ణ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ 82వ ప్లీనరీ సమావేశాల సందర్భంగా నానల్‌నగర్‌లో 2006వ సంవత్సరంలో పైలాన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా పైలాన్‌కు అధికారులు మరమత్తులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకుందన్నారు. పైలాన్‌కు మరమత్తులు చేపట్టాలని కోరుతూ ఖైరతాబాద్ జోన్ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కార్వాన్ నియోజకవర్గ నాయకులు చంటిబాబు, అబ్దుల్ అహ్మద్, కిషన్, హబీబ్ సియాజ్‌లు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్

చార్మినార్, జనవరి 20 ప్రభాతవార్త : పద్దెనిమిది సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని బహదూర్‌పుర అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20,21 తేదీలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతుందని,18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పకుండ తమ పేర్లను ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు.ఓటర్ లిస్ట్‌లో తప్పుల సవరణ, మార్పులు,చేర్పులు ఉంటే సరి చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.ఈ అవకాశాన్ని పాతబస్తీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజేష్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎఇఆర్ఓ వికాస్,బిఎల్ఓ సూపర్ వైజర్ కలీముద్దీన్ పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ : రాజశ్రీ

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన మహిళా కళాశాలకు కస్తూర్బాగాంధీ డిగ్రీ, పిజి కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్ రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజశ్రీ తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ పర్ టీమ్ సభ్యులు జరిపే సర్వేలో తమ కళాశాలకు 2005,2012, 2017 సంవత్సరాల్లో ఏ గ్రేడ్ గుర్తింపు లభించగా, 2024లో జనవరి 10,11తేదీల్లో నిర్వహించిన సర్వేలో తమ కళాశాలకు ఏ + గ్రేడ్ గుర్తింపు దక్కడం అభినందనీయమన్నారు.



మహేంద్రహిల్స్ శ్రీ క్రిష్ణమఠంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

## క్రిష్ణమఠంలో ఘనంగా రామతారక నామ హోమం పూజలు

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: అయోధ్య రామ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని శనివారం మహేంద్ర హిల్స్‌లోని శ్రీ క్రిష్ణమఠంలో నిర్వహించిన పవమాన హోమం, రామతారక నామ హోమం,అక్షింతల వితరణ వేడుకలు,పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, జె.రామక్రిష్ణలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ క్రిష్ణ భక్తి పౌండేషన్ అధ్యక్షులు అనంత క్రిష్ణ,కార్యదర్శి శ్రీనివాస పాడితాయ, కోశాధికారి హరిశ్ కల్‌మాడీ, తవల సమాజ అధ్యక్షులు పిటీ.విక్రమ్, కార్యదర్శులు గణేష్ రావ్, పూజారి ఎన్.కె.రామమూర్తిల ఆధ్వర్యంలో హోమం పూజలు ఘనంగా జరిగాయి.

## బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వంశీధర్‌గౌడ్



వంశీధర్‌గౌడ్‌కు నియాకమపత్రం అందిస్తున్న చంద్రశేఖర్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నీటిపారుదలశాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కే.వంశీధర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం జలసౌధలో జరిగిన కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.చంద్రశేఖర్‌గౌడ్, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి.రమ వంశీధర్‌గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా వంశీధర్‌గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలోని బిసి ఉద్యోగుల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిసి ఉద్యోగులసంఘం కార్యదర్శి నాయకోటి రవి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మీ మందిరంలో స్వచ్ఛ అభియాన్

చార్మినార్,జనవరి 20 ప్రభాతవార్త : అయోధ్యలో శ్రీ రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా దేవాలయాలు,పుణ్యక్షేత్రాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ నేపథ్యంలోనే శనివారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి,ఏబిపి ఫౌండేషన్ చైర్మన్ కావ్యరెడ్డి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ఆవరణను పరిశుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 500 సంవత్సరాలు తర్వాత ఈ నెల 22వ తేదీన అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట జరుగుతున్నదని,ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న మన కల నెరవేరుతున్నదని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు జనవరి నెల 14 నుంచి 22వ తేదీ వరకు దేశంలోని అన్ని దేవాయాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు జరుగుతన్నాయని ఆమె తెలియజేశారు. అంతకు ముందు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి,ఏబిపి ఫౌండేషన్ చైర్మన్ కావ్య రెడ్డి శనివారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరాన్ని సందర్శించారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మందిరం ట్రస్టీ శశికళ ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భాగ్యలక్ష్మీ మందిరంలో జరిగిన స్వచ్ఛ అభియాన్ కార్య క్రమంలో బిజెపి అంబర్‌పేట్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ పాతబస్తీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్టలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి : రామక్రిష్ణ



5వ వార్డు మహర్షి వాల్మీకి ఆలయంలో శుద్ధి చేస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: ఈ నెల 22న అయోధ్యలో బలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగే వేడుకలను ప్రతి ఒక్కరు తమ ఇండ్ల వద్ద ఘనంగా జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. స్వచ్ఛ తీర్త్‌ను పురస్కరించుకొని శనివారం 5వ వార్డు వాల్మీకి నగర్‌లోని మహర్షి వాల్మీకి ఆలయంలో శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సమాజ్ ప్రతినిధులు సతీష్, రన్‌వీర్, రాజు, వినోద్, అజయ్, మనోజ్, మహేశ్, రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయోధ్య రామ మందిర మహోత్సవంకు సహకరించండి

అల్వాల్, జనవరి 20 ప్రభాతవార్త: అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని వర్గాలు సహకరించాలని అల్వాల్ ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కోరారు. శనివారం పోలీసు స్టేషన్‌లో రామభక్తులుతో సిఐ సమావేశమై ఈ నెల 22వ తేదీన తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## జెబిఎస్‌లో మహిళ అదృశ్యం



అదృశ్యమైన నర్సమ్మ (ఫైల్ ఫొటో )

కంటోన్మెంట్, జనవరి 20 ప్రభాతవార్త: బోరబండ ప్రాంతానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మారేడ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తిమప్ప కథనం ప్రకారం బోర బండ ప్రాంతానికి చెందిన కె.నర్సమ్మ ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లోని ఇల్లంతకుంటకు వెళ్లింది. తిరిగి ఈ నెల 18న ఇల్లంత కుంట నుంచి సికింద్రాబాద్ జెబిఎస్‌కు చేరుకుంది. బస్ స్టేషన్ సమీపంలో ఉన్న సింహపురి రెస్టారెంట్‌లో భోజనం చేసిసి ఆమె వెంట తెచ్చుకున్న బ్యాగ్‌ను రెస్టారెంట్‌లోనే వదిలేసి అదృశ్యమైంది. ఆమె వదిలి వెళ్లిన బ్యాగ్‌ను రెస్టారెంట్ నిర్వాహకులు తనిఖీ చేసి అందులో ఉన్న సెల్‌ఫోన్, ఆధార్ కార్డు సహాయంతో ఫోన్ చేయగా ఇంటికి రాలేదని తెలిపారు. కుమారుడు స్వామి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ.లక్ష్మి నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కమిటీ రద్దు

సహకార శాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డి



నోటీస్ జారీ చేసిన సహకారశాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డి

ముషీరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: సీఎం అభీష్టం మేరకు జేఎన్‌జే కమిటీని రద్దు చేసినట్లు సహకార శాఖ అధికారులు డి.రమాదేవి, వెంకట్‌రెడ్డిలు తెలిపారు. ఈమేరకు శనివారం వారు అడక్‌బోర్డు ఎన్నిక ఫిబ్రవరి 4న నిర్వహిస్తున్నట్లు నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 4న జేఎన్‌జే సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేస్తున్నామని, జేఎన్‌జే స్థలంలోనే ఈ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో అడక్‌బోర్డును ఏర్పాటుచేస్తామని వివరించారు. ఈ సమావేశానికి సహకార శాఖ సికింద్రాబాద్ డిప్యూటి రిజిస్ట్రార్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారని, ఈబోర్డు జేఎన్‌జే మ్యాక్ హౌసింగ్ సొసైటీకి 5 డైరెక్టర్ పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తుందని తెలిపారు. జేఎన్‌జే స్వయం ప్రకటిత కమిటీని రద్దు చేసుకుని తన వద్దకు వస్తే పేట్‌బషీరాబాద్‌లోని 38 ఎకరాల భూమి స్వాధీనం చేస్తానని ముఖ్యమంత్రి పలు సందర్భాలలో బహిరంగంగా ప్రకటించారని గుర్తు చేశారు. టీం జేఎన్‌జే ఈ మేరకు పోరాటం చేసి విజయం సాధించిందని, టీం జేఎన్‌జే చేసిన పోరాటానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవటం పట్ల ముఖ్యమంత్రికి జేఎన్‌జే కృతజ్ఞతలు తెలియచేసింది. స్వయం ప్రకటిత సొసైటీ మేనేజింగ్ కమిటీని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవటం, కొత్తగా అడ్‌హాక్‌బోర్డును ఎన్నికల ద్వారా ఎంపిక చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం పట్ల జేఎన్‌జే వ్యవస్థాపక సభ్యులు పి.వి.రమణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. సభ్యులంతా ఫిబ్రవరి 4న జరిగే సర్వసభ్య సమావేశంలో తప్పనిసరిగా పాల్గొని బోర్డు ఎంపికకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళా బిల్లులో బిసిమహిళలకు సబ్‌కోటా కల్పించాలి

బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య,గుజ్జకృష్ణ

హైదరాబాద్, జనవరి 21,ప్రభాతవార్త: పార్లమెంట్‌లో పాసైన మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని అప్పుడే బిసి మహిళలకు రాజ్యాధకారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు శనివారం బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుండ్రాతి శారదగౌడ్, జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మమిళా బిల్లులో బిసి మహిళలకు ప్రాతినిథ్యం కల్పించకపోతే మహిళాబిల్లుకు సార్థకత లేదన్నారు. ఇప్పటికే మహిళా బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని లోక్ సభలో కూడా పెట్టిపూర్తిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు కోట్ల శ్రీనివాస్, జిల్లపల్లి అంజి, రేగుల మధుసూధన్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్, అనంతయ్య, కరుణశ్రీ,వాణి తదితరులు పాల్గొన్నారు.

## 27, 28న ఇంటర్‌నేషనల్ అవార్డ్స్-2024 ప్రదానం

సైఫాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: ఉమర్ అలిషా రూరల్ డవలఫ్‌మెంట్ ట్రస్ట్, జీవనది ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో సింగపూర్, మలేషియా దేశాలలో 12 మంది ప్రముఖులు 'ఇంటర్‌నేషనల్ అవార్డ్సు-2024' పేరిట పుష్కర అవార్డులను ప్రదానం చేస్తున్నామని ఆ సంస్థల ప్రతినిధులు పి.ఉషారాణి, ఐ.లక్ష్మీదుర్గా తెలిపారు. జీవనదుల అభివృద్ధి, ప్లాస్టిక్ నియంత్రణ కోసం కృషి చేస్తున్న ప్రముఖులకు, వివిధ రంగాలలో సేవలు అందించిన మేధావులకు ఈ అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సత్కరిస్తున్నామని శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా అడ్వయిజర్ డా.అచ్చుయ్యకుమార్‌రావు పాల్గొంటారని తెలిపారు.

## శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట భక్తి భావంతో జరుపుకోండి

సైఫాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: ఐదు శతాబ్దాల పోరాటాల ఫలితంగా ఈ నెల 22న అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ప్రజలంతా భక్తి భావంతో ఆ కార్యక్రమాన్ని తిలకించాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. హిందువులందరూ ప్రతి ఇంట దీపారాధన చేసి, అక్షింతలు చల్లుకుని రామనామం జపం చేయాలని కోరారు. శ్రీరామచంద్ర ప్రభు పాలన లోక కళ్యాణమని, ఆయన చరిత్ర చాలా గోప్పదని, నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శం కావాలని సూచించారు. రామ రాజ్యం కొనసాగాలని ఆయన అకాంక్షించారు. రాముడిపై రాజకీయాలు చేయరాదని, హిందూవుల మనోభావాలు దెబ్బతీసే చర్యలకు ఎవరు పాల్పడరాదని హెచ్చరించారు. ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 22న లోక్‌దళ్ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

## చేనేతను ప్రతిఒక్కరూ ఆదరించాలి : నటి భవశ్రీ

హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: గ్రామీణ హస్తకళా వికాస్ సమితి నేతృత్వంలో బంజారాహిల్స్ రోడ్‌నంబర్ 12లోని కళింగ కల్చరర్ హాల్‌లో ఏర్పాటైన జాతీయ పట్టు వస్త్రాప్రదర్శన టాలీవుడ్ వర్ధమాననటి భవ్యశ్రీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని, నేటికి వాటిపై వన్నె తగ్గలేదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని అన్నారు. చేనేత కళకారులు శ్రమతో రూపొందించిన హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ వినియోగించాలని అప్పుడే వారి కష్టానికి తగ్గఫలితం తమ వంతుగా ఇవ్వగలమన్నారు. నిర్వాహకులు తిరుపతి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శనలో దేశంలోని 14నగరాల నుంచి చేనేత కళాకారులు, చేతి పని బృందాలు తమ సిల్క్‌హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్‌మెటీరియల్ వంటి 50వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

## రోగులకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

మల్క కొమురయ్య

కంటోన్మెంట్,జనవరి 20 ప్రభాతవార్త: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు,డాక్టర్లు ముందుకు రావాలని పల్లవి పౌండేషన్ చైర్మన్ మల్క కొమురయ్య తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా శనివారం లోతుకుంట ప్రగతి నగర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్య పరీక్షలు చేయించుకున్న రోగులకు ఉచితంగా మంధులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నర్సింగ్ రావ్, సౌజన్య, ప్రసాద్ ఆసుపత్రి బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.



మణికొండ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ మేనేజ్డ్(ఎస్ఎంసి) నూతన కమిటీ ఎంపికలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్న మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి

## రజకుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



పవర్ బోర్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్

ధర్నాచౌక్ జనవరి 20 ప్రభాతవార్త: రజకుల సంక్షేమానికి కేంద్రప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌తో కలసి కవాడిగూడ డివిజన్‌లోని మోతీలాల్ నగర్ మరియు దోబీఘాట్‌ల వద్ద ఏర్పాటుచేసిన పవర్‌బోర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రజకుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మయోజన పథకం క్రింద రుణాలు అందచేయటానికి కృషి చేస్తోందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ రచనశ్రీ, రజక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ బొమ్మరాజు కృష్ణమూర్తి, వైస్‌ఛైర్మన్ ఎం.నర్సింహ, రజక గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శులు చంద్రమోహన్, పి.కృష్ణ, నాయకులు రాజేష్, ఏ.అశోక్, బుద్ధపూర్ణిమ దోబీఘాట్ అధనయక్షులు కే.రమేష్, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, బీజేపీ నేతలు జి.వెంకటేష్, రమేష్‌రాం, డివిజన్ అధ్యక్షకార్యదర్శులు మహేందర్‌బాబు, వి.ప్రభాకర్‌గంగపుత్ర, కేశవరాజు, బీజేవైఎం నాయకులు సలంద్రి శ్రీనివాసయాదవ్, పరిమళకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి : ఎమ్మెల్యే వివేకానంద


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల, జనవరి 20, ప్రభాతవార్త : చిత్తారమ్మ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం 125 గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవాలయంలో చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి వివేకానంద అధ్యక్షతన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత వైభవంగా జరిగే జాతరల్లో చిత్తారమ్మ దేవి జాతర కూడా ఒకటని, ఈ జాతరలో అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అంతకుముందు చిత్తారమ్మ జాతరపై సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంతయ్యగౌడ్, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి, బాలానగర్ డిసిపి ఎస్.శ్రీనివాసులు, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, రసీద్‌బేగ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్రఅశోక్, భాస్కర్, పాల్గొన్నారు.

## మరింత అభివృద్ధి చేపడతాను : ఎమ్మెల్యే వివేకానంద


కృతజ్ఞత యాత్రలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న స్థానిక ప్రజలు

నిజాంపేట్, జనవరి 20, ప్రభాతవార్త : అభివృద్ధిని ఆదరించారు.. మరింత అభివృద్ధి చేపడతానని ఎమ్మెల్యే వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధి నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రగతి నగర్ 4వ డివిజన్ నందు ఎమ్మెల్యే కెపి వివేకానంద కృతజ్ఞత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ళలో చేపట్టిన అభివృద్ధిని గుర్తుంచుకుని, తర్వాత ఐదేళ్ళలో చేపట్టే అభివృద్ధిని ఆశించి మీలో ఒకడిగా, మీ ప్రజా ప్రతినిధిగా నన్ను ఎన్నుకొని ఇంతటి అఖండ విజయాన్ని అందించినందుకు కుత్బుల్లాపూర్ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియ జేసేందుకు ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులుక, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ శిక్షణా కేంద్రం ప్రారంభం


డైరెక్ట్ ఇంగ్లీష్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ రెవ ఆంథోని సగయరాజా

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 20, ప్రభాతవార్త: ఆంగ్ల భాషా శిక్షణలో ప్రసిద్ధి చెందిన డైరెక్ట్ ఇంగ్లీష్ శిక్షణా కేంద్రాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీలో శనివారం అకడమిక్ కౌన్సిల్ చైర్మన్, సెయింట్ జోసెఫ్ కళాశాల ప్రిన్సిపాల్ రెవ ఆంథోని సగయరాజా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్ట్ ఇంగ్లీస్ శిక్షణా సంస్థ ఎంతో ప్రసిద్ధి చెందినదన్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకునే వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా డైరెక్ట్ ఇంగ్లీష్ మేనేజింగ్ డైరెక్టర్ (ఇండియా) సోన్యా చౌదరి మాట్లాడుతూ ఇది యూకే ఆధారిత ప్రపంచ నెంబర్ వన్ ఇంగ్లీష్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ అని అన్నారు. ఇది 120 సంవత్సరాలుగా 20కిపైగా దేశాలలో లక్షా డెబ్బై ఐదువేల మంది విద్యార్థులకు (ఆఫ్‌లైన్, ఆన్‌లైన్) శిక్షణ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, సెయింట్ మేరిస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర మాధవి, గ్లోబల్ ఎడ్జ్, ఐఐహెచ్ఎం ప్రిన్సిపాల్ పార్ ఎక్సలెన్స్ అవార్డు విజేత, ఆథరింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు ఎం షెర్విన్ పాల్గొన్నారు.

## నేడు నటభూషణ్ శోభన్‌బాబు 88వ జయంతి

రవీంద్రభారతి, జనవరి 20 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగుజాతి అందాల నటుడు, నటభూషణ్ శోభన్‌బాబు 88వ జయంతి వేడుకలలో భాగంగా రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నేడు 21 ఆదివారం ఉదయం 9.30నుండి రాత్రి 9.30గంటల వరకు మాజీ ఎంపి మల్లురవి సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సాంస్కృతిక పర్యాటక ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేసి విశిష్ట అతిథులు కోలేటి దామోదర్‌గుప్తా, డా. మహ్మద్‌రఫీ, నవరస గాయని ఆమని, సుధాకర్‌బాబు, కె.భోగరాజు, రామకృష్ణ, లాల్‌బహదూర్‌శాస్త్రి తదితర శోభన్‌బాబు అభిమానులతో కలిసి ప్రముఖ సినీనటీమణులు రోజారమణి, ఆమనిలను శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్‌లతో ఘనంగా సత్కరించనున్నట్లు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, భీమ్‌రెడ్డి, ఆమని, రామకృష్ణ, పద్మారావులు మీడియా సమావేశంలో తెలిపారు.

## జీడిమెట్లలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల, జనవరి 20, ప్రభాతవార్త : జీడిమెట్ల ఎస్ఎస్1 సబ్‌స్టేషన్‌లోని నేడు ఉదయం 9.30 గంటల నుండి 11.30 గంటల వరకు అయోధ్య నగర్, వినాయక్ నగర్, ఎపిఐఐసి కాలనీ, కళావతి నగర్, న్యూ షాపూర్ నగర్, షాపూర్‌నగర్ మార్కెట్ ప్రాంతం, షాపూర్‌నగర్ మెయిన్ రోడ్ అలాగే జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాలలో ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు, ఇందకు ప్రజలు సహకరించాలని విద్యుత్‌శాఖ అధికారి ఏఈ పి.ప్రసూన కోరారు.


సదస్సులో సూచనలు సలహాలు ఇస్తున్న పోలీసు అధికారులు

## జాతీయ రహదారి భద్రతా మాసంపై అవగాహన సదస్సు

కొంపల్లి, జనవరి 20, ప్రభాతవార్త : జాతీయ రహదారి భద్రతా మాసం దృష్ట్యా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ రోడ్డు ప్రమాదాల భద్రతకు సంబంధించి నిజాంపేట్‌లోని జెడ్‌పిహెచ్ స్కూల్‌లో ఈ నెల 15 వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జరిగే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో సుమారు 300మంది విద్యార్థులందరికీ రోడ్డు భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణకు రోడ్డుపై ప్రయాణించే వారు పాటించాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ వేణు గోపాల్‌రెడ్డి, కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ వెంకట్రావు, మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కుమార్, ఎస్ఐపీ మల్లేశ్వర్, పీసీ బాలకృష్ణ, హెచ్‌జీ వెంకటయ్యలు హాజరయ్యారు.

## మహాదేవపురం ప్రధాన రహదారిపై ఆక్రమణలను తొలగిస్తాం : మల్లారెడ్డి

జీడిమెట్ల, జనవరి 20, ప్రభాతవార్త : మహాదేవపురం ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగిస్తామని డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం మహాదేవపురం కాలనీకి డిప్యూటీ కమీషనర్ మల్లారెడ్డి విచ్చేసి కాలనీలో ఉన్న పలు రకాల సమస్యలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా 100 ఫీట్ల రోడ్డు ఆక్రమణ, కాలనీ సొసైటీ కార్యాలయం, కాలనీలో ప్రభుత్వం జరుపుతున్న అభివృద్ధి పనులలో లోపించిన నాణ్యతను ఆయన దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజుల్లో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రావుల శేషగిరిరావు, మున్సిపల్ అధికారలు, మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి రంజిత్‌రెడ్డిపై కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త: బిఆర్ఎస్ ఎంపి రంజిత్‌రెడ్డిపై బిజెపి నేత మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బంజారాహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. స్టేషన్‌వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ "సంస్కారం లేని వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై తప్పని పరిస్థితుల్లో పోలీసులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది. అతనిపేరు చెప్పడానికి కూడా నామనసు అంగీకరించడం లేదు. అలాంటి వ్యక్తులను పట్టించు కోను. కానీ పార్టీ పెద్దల సూచనల మేరకు పోలీసు లకు ఫిర్యాదు చేశా "అని తెలిపారు. ఘటన సంబం ధించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. మూడురోజుల క్రితం చేవెళ్ల ఎంపీ, విశ్వేశ్వర్‌రెడ్డి మధ్య జరిగిన ఫోన్ సంభాషణకు సంబంధించి ఫిర్యాదు ఇచ్చారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## తల్లీ బిడ్డల అదృశ్యం

చేసుకున్నాడు. దంపతులు గొడవను మరిచి మరునాడు నుంచి యదావిధిగా మాట్లాడుకోవడం జరిగింది. డిసెంబరు 27వ తేదీ ఉదయం పని నిమిత్తం భార్యకు చెప్పి బయటకి వెతుతున్న సమయంలో మద్యాహ్నం ఆసుపత్రికి వెళతానని రేఖ చెప్పినట్లు మల్లేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. సాయంత్రం 7 అయినా భార్య బిడ్డలు జాడ లేక పోవడం స్థానికంగా ఎంత వెతికినా ఫలితం లేక పోయింది. అత్తా మామలకు ఫోన్ చేసి బిడ్డ వచ్చిందా అని అడగగా వారు రాలేదని సమాధానం ఇచ్చారు. భార్య బిడ్డల ఆచూకి లేకపోవడంతో మల్లేష్ డిసెంబరు 29వ తేదీన అల్వాల్ పోలీసుకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇరవై రోజులకు పైబడినా ఇరువురి జాడ లేక పోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

## జాతీయస్థాయిలో క్రీడలు, క్రీడాకారులకు ప్రోత్సాహం కరువైంది : ఎమ్మెలే తలసాని


యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి కరాటే పోటీలసు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

యూసుఫ్‌గూడ, జనవరి 20, ప్రభాతవార్త : జాతీయస్థాయిలో క్రీడలు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువైందని మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో యూనిక్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి కరాటే పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచలోని అనేక దేశాలు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయని చెప్పారు. మన దేశంలో క్రికెట్ అనే క్రీడ మాత్రమే ఉన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం అన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. క్రీడాకారులు ఇలాంటి పోటీలను వేదికగా చేసుకొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడలను ప్రోత్సహించేందుకు, అవసరమైన సహాయసహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని ప్రకటించారు. ఈ పోటీల నిర్వహకులను తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. ఈ కరాటే పోటీలలో 10 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొంటున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు రాజేశ్వరి, చౌహాన్, నరేష్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్‌లను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలి

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

రవీంద్రభారతి, జనవరి 20 ప్రభాతవార్త : వీరశైవ లింగాయత్‌లు తెలంగాణ రాష్ట్ర బిసి జాబితాలోవున్నా కేంద్రంలో ఒబిసి జాబితాలో లేరని, ఈ విషయం లో పలుమార్లు ఢిల్లీలో ధర్నాలు చేయడం జరిగిందని, వారిని వెంటనే కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యుడు, బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్, సమాచార కమిషన్‌లలో నామినేటెడ్ పదవుల్లో బిసిలకు 50శాతం కేటాయించాలని కోరారు. గత పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్/బిఆర్ఎస్ రాష్ట్ర ఖజానాను ఖాళీచేసి అప్పులపాల్జేసి పోయిందని దుయ్యబడుతూ వచ్చే ఏడాదివరకైనా వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి తగిన బడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్.కృష్ణయ్య విశిష్ట అతిథులు ఎం.కోదండరాం, ఎంపి బిబి పాటిల్, గుజ్జకృష్ణ, చెన్న ఈశ్వరప్ప, పి.సంగమేశ్వర్ తదితరులతో కలిసి వీరశైవ లింగాయత్-లింగబలిజ సంఘం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించి, సంఘం నూతన సంవత్సరం 2024 డైరీ, క్యాలెం డర్లను ఆవిష్కరించారు. అనంతరం కోదండరాం, పాటిల్ ప్రసంగించారు.

## త్వరలో బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తా: మంత్రి పొన్నం ప్రభాకర్


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లకొండ వెంకటేశ్వర్లు

చిక్కడపల్లి, జనవరి 20 ప్రభాతవార్త: రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు బ్రతుకుదెరువు కోసం ప్రమాదకరమైన కల్లుగీత వృత్తి చేస్తున్నారని, రెండు రోజులకొక్కరు చనిపోతున్నారని, కార్మికుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణ, బెల్లకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. వందలాది మంది కార్మికులు ప్రమాదాలకు గురై చేతులువాళ్ళు విరిగి మంచాన పడుతున్నారని, వెంటనే ప్రమాద నివారణ చర్యలు చేపట్టి సేఫ్టీ మోకులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, నెల రోజులలోపు ఇవ్వాలని, మెడికల్ బోర్డు నిబంధన తొలగించాలని, టాడి కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు బడ్జెట్ కేటాయించి గీత కార్మికుల ఉపాదిని మెరుగు పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు వి.వెంకటనర్సయ్య, ఎం.కృష్ణస్వామిగౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బోయపల్లి సుధాకర్‌గౌడ్, ఆంజనేయులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు హరిచరణ్‌గౌడ్, ప్రేమ్‌దాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యంలో సృజన శీలత ప్రతిబింబింపజేయాలి

### సాంస్కృతిక, పర్యాటకశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు

నాంపల్లి, జనవరి 20 ప్రభాతవార్త : తెలుగు సాహిత్యంలో సృజనశీలతను ప్రతిబింబించే లక్ష్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ పనిచేయాలన్న తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అకాడమీ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాల్లో ఒకటిగా సాహితీవేత్తల కోసం ప్రత్యేకంగా పునాస పేరున సాహిత్య పుస్తకాన్ని ప్రచురించడం శుభపరిణామనని శనివారం డా. బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్లో పునాసను పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి శైలజరామయ్యర్, ఎండి రమేష్‌నాయుడు, అకాడమీ కార్యదర్శి డా. బాలాచారి, ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ పత్రికలో అనేకమంది సాహిత్యకారులు రచించిన అద్భుత వ్యాసాలు, కథలు, కవిత్వమే కాకుండా అనేక పుస్తకాల సమీక్షలు ప్రచురించడం బాగుందని అభినందిస్తూ రాష్ట్రంలో రచయితలు, కవులు ఎంతోమంది ఉన్నారని, వారి నుండి మరిన్ని రచనలు వచ్చేలా చూడాలని అకాడమీకి జూపల్లి సూచించారు.

### అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టువస్త్రాలను సమర్పించడం సంతోషం

సనత్‌నగర్,జనవరి 20, ప్రభాతవార్త : అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టువస్త్రాలను సమర్పించడం చాలా సంతోషదాయకమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయం లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అయోధ్య రాముడికి సమర్పించనున్న పోచంపల్లి పట్టు వస్త్రాలను మగ్గంపై తయారీని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.

## కేశవగిరిలో అత్యంత వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం


కార్యక్రమంలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,లతామా ఫౌండేషన్ చైర్మన్ మాధవిలత

చాంద్రాయగుట్ట,జనవరి 22 ప్రభాతవార్త : అయోధ్యలో ఈ నెల 22వ తేదీన జరగనున్న శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం స్పందర్భంగా లతామా ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్ల మాధవిలత ఆధ్వర్యంలో పాతబస్తీ చాంద్రాయణగుట్ట కేశవగిరిలోని శ్రీ సీతారామ మందిరంలో శనివారం శ్రీ సీతారామ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది.పూజలు నిర్వహించి శ్రీ సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్,మనోజ్ కుమార్,చాంద్రాయణగుట్ట సిఐ,స్థానిక దేవాలయా కమిటి ప్రతినిధులు ప్రభాకర్ రాజు, రామకృష్ణ,అశోక్ కుమార్,నరేందర్,రవికుమార్,నవీన్ రాజు,యాదయ్య,యమన్‌సింగ్ పాల్గొన్నారు.

## కూతురు ఇంటికి వచ్చిన తల్లి అదృశ్యం



నార్సింగి, జనవరి 20 ప్రభాతవార్త : పండగ కోసం కూతురు ఇంటికి వచ్చిన తల్లి అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు ప్రాంతానికి చెందిన తంగెళ్ల శారదమ్మ(75) సంక్రాంతి పర్వదినం కోసం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం బృందావన్ కాలనీలో ఉంటున్న తన కూతురు వద్దకు వచ్చింది. ఈనెల 18.వ,తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి దారి తప్పిపోయింది. ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులంతా కలిసి పరిసర ప్రాంతాలలో వెతికారు. ఫలితం లేకపోవడంతో బంధువులకు ఫోన్లు చేసి ఆరా తీశారు. అయినా ఆచూకి లభించకపోవడంతో నార్సింగి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఫొటోలోని వృద్ధురాలు ఎక్కడైనా కనిపిస్తే 9963496837 ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.






## ఇథనాల్ పాలసీని అమలు చేయడం అప్రజాస్వామికం

### ప్రొఫెసర్ హరగోపాల్



సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్, శాస్త్రవేత్తలు, మేధావులు

చిక్కడపల్లి, జనవరి 20 ప్రభాతవార్త: ప్రజలతో చర్చించకుండా ఇథనాల్ పాలసీని అమలు చేయడం అప్రజాస్వామికమని కేంద్రప్రభుత్వ పూర్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్.శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రజల కోసం శాస్త్రవేత్తలు, టిపిఎస్‌కె సంయుక్త ఆధ్వర్యంలో 'ఆహారపంటలతో ఇథనాల్ ఇంధనం-సాధ్యత, సుస్థిరత, శాస్త్రీయత అంశంపై సెమినార్ జరిగింది. ప్రారంభోపన్యాసంను ఆన్‌లైన్‌లో ఈఏఎస్ శర్మ మాట్లాడారు. మన జీవన ఇంధనం విధానంలో వివేకం ఎంత, అనే అంశంపై మాట్లాడారు. మన దేశంలో ప్రతి పాలసీ ప్రజలతో చర్చించకుండా ఏసీ రూములలో కూర్చున్న మన ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు చేస్తున్నారని, ఇది పూర్తిగా అప్రజాస్వామ్య వ్యతిరేకమని అభిప్రాయపడ్డారు. ఇథనాల్ ఉత్పత్తిని బ్రెజిల్, అమెరికా తదితర అభివృద్ధి చెందిన దేశాలు వదులుకున్న తర్వాత మన దేశం దానిని ఎత్తుకోవడం సరైన విధానం కాదని, ఎందుకంటే దేశంలో ఆహారం లేక ఇప్పటికీ 30శాతం మంది ప్రజలు ఆకలితో ఆహార కొరతతో, పౌష్టికాహార కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలు నిలుపుదల చేయకపోతే,భవిష్యత్తులో నీటి వినియోగం పెరిగి భూగర్భ జలాల కొరత, నీటి కొరత, ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇథనాల్ పాలసీని అభివృద్ధికి సంకేతంగా చూయిస్తున్నాయన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ అహ్మద్ ఖాన్, డాక్టర్ కె.వెంకటరెడ్డి, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.విజయ్ తదితరులు ఇథనాల్ వల్ల జరిగే ఇబ్బందులు, అనర్థాలు తదితర అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో స్వరాజ్యవేదిక నాయకులు కన్నెగంటి రవి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వరరావు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కెవై.రత్నం, రాష్ట్ర పర్యావరణవేత్త ఎం.సత్యనారాయణరావు, చిత్తనూర్ వార్తా బుల్‌టెన్ సంపాదకులు కెజె.రామారావు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు, రైతులు, బాధిత గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దేశం రామనామంతో మారుమ్రోగుతోంది

### కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, జనవరి 20 ప్రభాతవార్త: దేశం ప్రస్తుతం రామనామంతో మారుమ్రోగుతోందని, ప్రజలందరు ఆయోధ్యలో జరిగే రాములవారి ప్రాణప్రతిష్ట ఎప్పుడెప్పుడా అని ఎదురుచూపులు చూసే సమయం ఆసన్నమైందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం గాంధీనగర్ డివిజన్‌లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తన ప్రత్యేక నిధులు రూ.65లక్షలతో నిర్మించిన అశోక్‌నగర్ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నూతన భవన సముదాయాన్ని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. అశోక్‌నగర్‌లో మహిళలంతా చైతన్యవంతులని, తనకు ఈ ప్రాంతంలో అనుబంధముందని, గతంలో తాను ఇక్కడే ఉన్నానని, ఈ ప్రాంతాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు


**వార్త VAARTHA CLASSIFIEDS**

**LOST**

★ I, MOHD ARIF S/o. MD. ABDUL WAHEED R/o. H.No.3-6-840, Dattanagar, Narayanaguda, Hyderabad. While I am Travelling from House to YMC Xerox Shop, I Lost my Original SSC Memo Certificate, If anyone found plz Cont. 9885668867. (Ro.No.6119483)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**PUBLIC NOTICE**

**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**

**O.S. No. 581 of 2023**

Between :-
**Mulajkar Kunda and 2 others ...Plaintiffs**
And
**The Tahsildar ...Defendants**
To
**All Concerned**

**NOTICE**

That, the above case is filed by the plaintiffs against the Defendants for Declaring the Declaring the plaintiff No.1 to 3 as the legal heirs and successors of Late Aashok Mulajkar against The Tahsildar, Nampalli Mandal, Hyderabad and All Concerned, vide OS No.581 of 2023, on the file of Hon'ble II Additional Chief Judge City Civil Court At Hyderabad, in, Being a portion of Plot No.61, Admeasuring about 360 square yards(equivalent to 300 square meters) bearing Municipal No. 3-5-167, (H.No.3-5-1092/6/1) Venkateshwara Colony, Beside Narayanaguda Water Tank, Narayanguda, Hyderabad-500 027. The said matter is posted on **at 10:30 AM,** if you fail to appear on **02.02.2024 at 10:30A.M.,** before the above said Hon'ble Court either in person or through Advocate, the matter will be decided ex-parte as per law

(By Order of the Hon'ble Court)

**V VENKAT RAMANA REDDY**
H.No.3-5-1125 TO 1129, Kachiguda X Roads, Hyderabad-500 027, **Cell No.9059560123**

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Smt. Radha Madhavi W/o. Suresh Babu,** R/o. H.No.4-65, Vikas Nagar, Dilsukhnagar, Hyderabad, Telangana State-500060 while going from her residence for Xerox copies at chaitanyapuri X Roads, she has lost the original sale deed document No.10114/1993 dated 30-8-1993 relating to plot bearing No.250, adm. 233 sq.yds., in Sy.No.308, situated at Bagh Hayathnagar, Hayathnagar Rev. Mandal, under LB Nagar Municipality, R.R. District. If any person(S) or who come across the custody of the said original sale deed document No. 10114/1993 dated 30-8-1993 be pleased to handover to the undersigned or to my client.

**Sd/- BOLLAM SOMAIAH**
**Advocate**
Office at 4-9-530, Raja Rajeswari Colony, Hayathnagar, R.R.District. 501505.
**Cell No.9866158422**

**IN THE COURT OF THE HON'BLE VIIth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD**

**O. S. No: 3594 of 2023**

Between :
**State Bank of India ...Plaintiff**
AND
**Kotturu Siddulu ...Defendant**

To
**Kotturu Siddulu** S/o Sathaiah, Aged 50 years, Occ: Employee, R/o H.No1-9-202/ 29, Gandhi Nagar, Kapra Secunderabad 500062.

**NOTICE**

Take notice that the plaintiff bank filed the above suit for recovery of amount against the defendant and the said suit is stands posted for your appearance on **25.01.2024.** Hence your are hereby directed to appear before the said court **on 25.01.2024 at 10.30 AM** personally or through an advocate failing which the matter will be heard in your absence.

// By order of the Court //

**B. Sriram Kartik,**
**S. Kishore**
**Advocates**
Plot No.22, Sri Sai Nagar Colony, Road No.4, GSI Post, Hyderabad-500068.

## కొలిక్కిరాని ఇంజాపూర్ రోడ్డు పంచాయితీ
### రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న పట్టాదారులు స్థానికులు...



రోడ్డు వేయడానికి గల సర్వేను పరిశీలిస్తున్న ఆర్ అండ్ బీ అధికారులు

**తుర్కయంజాల్, జనవరి 20 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్-తొర్రూరు రోడ్డు విషయంపై గత కొంతకాలంగా వివాదం నడుస్తోంది. రోడ్డు విషయమై ఇరువర్గాల మధ్య గతం నుంచి గొడవలున్నాయి. ఇరువర్గాలు కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడంతో పంచాయితీ పెద్దదైంది. తాజాగా కోర్టు ఉత్తర్వుల మేరకు శనివారం పోలీసుల సహకారంతో ఆర్ అండ్ బీ అధికారులు రోడ్డువేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న రెండు వర్గాల మద్దతుదారులు ఘటనాస్థలి వద్ద భారీగా గుమిగూడారు. గ్రామ నక్షప్రకారం రోడ్డు వేయాలని ఓ వర్గం ఆందోళనకు దిగింది. అధికారులు పట్టా భూమి నుంచి రోడ్డు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తరుణంలో ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునే ప్రయత్నం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పోలీసులు మహిళను అడ్డుకున్నారు. ఆందోళనకారులను అరెస్ట్ చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం పోలీసుల సహకారంతో ఆర్ అండ్ బీ ఈఈ, రెవెన్యూ అధికారులు మళ్లీ రోడ్డు వేసేందుకు యత్నించారు. అధికారులతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తీవ్ర వాగ్వాదానికి దిగడంతో పనులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ శ్యాంప్రకాశ్ మాట్లాడుతూ తమకు వచ్చిన అనుమతుల ప్రకారం ఏడు మీటర్ల విస్తీర్ణంలో రోడ్డు వేస్తున్నామన్నారు. పట్టాదారులకు ఎలాంటి నష్టం జరగకూడదన్నదే తమ ఉద్దేశమన్నారు. రెండు వైపుల పట్టాదారులు ఒప్పుకుంటే నక్ష రోడ్డుకు ఇరువైపులా 20 మీటర్ల విస్తీర్ణంలో రోడ్డు వేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోడ్డు నిర్మాణానికి గ్రామస్థులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్ దత్తు, ఆర్ అండ్ బీ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, మండల సర్వేయర్ జ్యోతి, వనస్థలిపురం సీఐ వెంకట్, ఎస్ఐ జగన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### బాధ్యతలు చేపట్టిన మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు కొత్త ఇన్స్‌పెక్టర్‌గా బదిలీపై వచ్చిన కాశీ విశ్వనాథ్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కమీషనర్ సుధీర్‌బాబు చేసిన ఇన్స్‌పెక్టర్ల సాధారణ బదిలీల్లో భాగంగా మంచాల పిఎస్‌లో పని చేస్తున్న కాశీవిశ్వనాథ్ మీర్‌పేట్‌కు బదిలీపై వచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన ఇన్స్‌పెక్టర్‌గా ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పిఎస్‌కు చెందిన ఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

### పాణ ప్రతిష్ట కార్యక్రమానికి తరలిరావాలి : భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జనవరి 20 ప్రభాతవార్త :** అమోద్యలో ఈ నెల 22వ తేదీన జరుగనున్న అయోధ్య రాములవారి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ప్రధాని మోడి స్వచ్ఛతీర్థ్ పిలుపుమేరకు డివిజన్‌లోని సలీంనగర్ గణేష్ టెంపుల్ మూసారాంబాగ్‌లోని రామాలయంలో ఆమె నాయకులు, కార్యకర్తలతోకలిసి ఆలయాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఇంటికి శ్రీరాములవారి అక్షింతలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌రెడ్డి, గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, ప్రవీణ్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి : ఏసిపి



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎసిపి సత్యనారాయణ

**మలక్‌పేట, జనవరి 20 ప్రభాతవార్త :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సౌత్ ఈస్ట్ జోన్ మలక్‌పేట ట్రాఫిక్ ఎసిపి కె.సత్యనారాయణ పేర్కొన్నారు. మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎసిపి సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. దేశంలో అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ మాట్లాడుతూ మార్కెట్‌కు వచ్చే ట్రాలీ డ్రైవర్స్ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. మలక్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎక్కువ శాతం అతివేగంతో వాహనాలను రోడ్లపై నడపడంవల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్చి అసోసియేషన్ అధ్యక్షుడు వంజరి వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దుగ్గు జగదీష్, వాపారస్తులు దదువై ప్రకాష్‌రావు, ఎం.కృష్ణ, జి.బాలాజీ, ఎస్‌జిఐఎస్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం : ఏఈ

**కుషాయిగూడ, జనవరి 20 ప్రభాతవార్త :** మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా లో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కుషాయిగూడ రామకృష్ణ తెలిపారు. కుషాయిగూడ సబ్ స్టేషన్ పరిధిలోని లెవెన్ కె.వి సాయిబాబా టెంపుల్ ఫీడర్ పరిధిలోని ఈసీఐఎల్ మెయిన్ రోడ్ కోర్టు కాంప్లెక్స్ ఏరియా హాస్పిటల్ ఇండస్ట్రియల్ ఏరియా భారత్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ ప్రాంతాలలో ఈ నెల 21 ఆదివారం ఉదయం 10 గంటలకు 12 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని.... అదేవిధంగా కమలానగర్ లెవెన్ కె.వి ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోనీ నార్త్ కమలనగర్, భవానినగర్, ఎలా కంపెనీఏరియా, మార్కండేయనగర్, సుభాష్‌చంద్రనగర్, పరిమళానగర్ ప్రాంతాల్లో ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ తెలిపారు.

## రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి కృషి



ఇఫ్తేకార్ నజీబ్‌ను సన్మానిస్తున్న చేగూరి వెంకటరమణ, వ్యాపారస్తులు

**మలక్‌పేట, జనవరి 20 ప్రభాతవార్త :** మలక్‌పేట మహబూబ్‌మాన్షన్ మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడానికి వ్యాపారస్తులు కృషి చేయాలని హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్సన్ ఇంఛార్జి సయ్యద్ ఇఫ్తేకార్ నజీబ్ పేర్కొన్నారు. మార్కెట్ పాలక వర్గం రద్దయిన నేపథ్యంలో శనివారం ఆయన పర్సన్ ఇంఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఇఫ్తేకార్ మాట్లాడుతూ మిర్చి సీజన్ కావడంతో మార్కెట్‌కు తమ సరుకును తీసుకువచ్చే రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా అధికారులు, వ్యాపారస్తులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రంలో ఎస్‌జిఐఎస్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై సమీక్ష : మేయర్ చిగిరింత పారిజాత



బడంగ్‌పేట్‌లో సమీక్ష నిర్వహిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అత్యవసరంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, వాటి ప్రగతి, అసంపూర్తి పనులపై వారితో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో కమీషనర్ బడుగు సుమన్‌రావు, డిఇఇ జ్యోతిరెడ్డి, ఎఇఇలు బిక్కూ నాయక్, వినీల్‌గౌడ్, టిపిఎస్ మాలప్ప, ఆర్ఓ డి.చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
**వైకుంఠపురంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం...** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ నాదర్‌గుల్ వైకుంఠపురం కాలనీలో సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ వినీల్‌గౌడ్, స్థానికులు బంగారు బాబు, సుభాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అర్ధమండల శనీశ్వర పూజ

**హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** కొత్తపేట మారుతినగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి, శ్రీరాజరాజేశ్వరి, శ్రీహరిహరత అయ్యప్పస్వామి వారి దేవాలయంలో ఈనెల 21వ తేదీ నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు అర్ధ మండల శనీశ్వర పూజ నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీశనీశ్వరస్వామికి ఈనెల 21వ తేదీ ఆదివారం నుంచి ఫిబ్రవరి 10వ తేదీ శనివారం వరకు తైలాభిషేకం, తిలార్చన కార్యక్రమాన్ని ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పూజ ద్వారా శని దోషముల నుంచి విముక్తి పొందుతారని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నర్సింహారెడ్డికి నాయకుల అభినందనలు



బొక్క నర్సింహారెడ్డిని అభినందిస్తున్న బిక్షపతిచారి, గోవర్ధన్‌రెడ్డిలు

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షునిగా వరుసగా నాలుగవ సారి నియమితులైన బొక్క నర్సింహారెడ్డిని మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లకు చెందిన పలువురు బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి, భీమ్‌రాజ్, నాయకులు కోడూరు సోమేశ్వర్, ఆవుల సత్తయ్య, కీసర కృష్ణారెడ్డి, సుధాకర్ తదితరులు నర్సింహారెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.
**నర్సింహారెడ్డికి శూరకర్ణారెడ్డి సన్మానం...** బిజెపి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన బొక్క నర్సింహారెడ్డిని రాష్ట్ర బిజెవైఎం కార్యవర్గ సభ్యుడు రామిడి శూరకర్ణారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం అధికార ప్రతినిధి బండి దీక్షిత్, రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ హరీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ వైకుంఠపురంలో సిసి రోడ్డు పనులు

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ నాదర్‌గుల్ వైకుంఠపురం కాలనీలో సిసి రోడ్డు పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్‌రెడ్డితో కలిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఇఇ వినీల్‌గౌడ్, స్థానికులు బంగారు బాబు, సుభాన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పన్నాలకు అక్షితలు అందజేత



పన్నాలకు అక్షితలు అందజేస్తున్న విశ్వహిందు పరిషత్ ప్రతినిధులు

**నాచారం, జనవరి 20 ప్రభాతవార్త:** మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డికి శనివారం విశ్వహిందు పరిషత్ ఉప్పల్ అధ్యక్షులు ముక్తానాగ రమేష్ నాయుడు బృందం అయోధ్య శ్రీరామ అక్షితలను అందజేశారు. ఈ సందర్భంగా పన్నాల మాట్లాడుతూ శ్రీరాముడి అక్షితలను అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హిహెచ్‌పీ కార్యదర్శి తూడి మక్తాశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చిరాకు సురేష్‌రెడ్డి, బోడుప్పల్ విశ్వహిందు పరిషత్ నగర అధ్యక్షుడు తాడురు రమేష్, సుందర్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## అక్షింతలు అందరూ స్వీకరించాలి : రమేష్‌గౌడ్

**కుషాయిగూడ, జనవరి 20 ప్రభాతవార్త :** అయోధ్య శ్రీరామ ప్రతిష్ట సందర్భంగా పంపబడిన అక్షింతలను ప్రతి ఒక్కరూ స్వీకరించాలని మాజీ కౌన్సిలర్ ఎర్ర రమేష్‌గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా అందుతున్న స్వామివారి అక్షింతలను కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం, శ్రీ విజయదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయం, జై జవాన్‌కాలనీ, అదేవిధంగా దేవాదాయశాఖ పరిధిలోని అన్ని ఆలయాలకు అందిన అక్షింతలను ఆయా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్వామివారి భారీ ఊరేగింపు చేస్తూ ఇంటింటికి అక్షింతల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు రంగస్వామి ప్రధాన కార్యదర్శి పత్రి శ్రీనాథ్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా చెన్నకేశవ స్వామి సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనుల్లో నాణ్యతప్రమాణాలు పాటించాలి

**హయత్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** సరైన లెవల్స్ చూసుకుంటూ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్, 6వ వార్డు కౌన్సిలర్ పసుల రాజేందర్ అన్నారు. వార్డు పరిధిలో కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో దాదాపుగా డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పనుల్లో నాణ్యతను పాటించాలని సూచించారు.

## రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంచుకోవాలి : నాగోల్ ఆర్టీఏ సురేష్‌రెడ్డి



ప్రమాణం చేస్తున్న ఆర్టీఏ అధికారులు

**హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని నాగోల్ ఆర్టీఏ సురేష్‌రెడ్డి సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా శనివారం నాగోల్ ఆర్టీఏ కార్యక్రమంలో పలువురు డ్రైవర్లతో సదస్సు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో నా వంతు బాధ్యత నేను నిర్వహిస్తానని పలువురితో ఆయన ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలన్నారు రోడ్డు భద్రత సూత్రాలను తప్పనిసరిగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాల నుంచి రక్షించబడి వారి కుటుంబ సభ్యులకు, ఇతరులకు మేలు చేసిన వారమవుతామన్నారు. దేశ పౌరులుగా ప్రమాద రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రతి ఒక్కరు కంకణ బద్దలు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ ఎంవిఐ లు, సిబ్బంది, పలువు డ్రైవర్లు పాల్గొన్నారు.

## త్వరలో నూతన వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం : కార్పొరేటర్ శాంతిశేఖర్



నూతన వార్డు కార్యాలయాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి శేఖర్

**నాచారం, జనవరి 20 ప్రభాతవార్త:** నాచారం డివిజన్‌లో రూ. 75లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వార్డు కార్యాలయం పనులు పూర్తి దిశకు చేరుకున్నాయని త్వరలో ప్రారంభించబోతున్నట్లు కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కమ్యూనిటీ హాల్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో ప్రజలకు అందుబాటులోకి నూతన కమ్యూనిటీ హాల్ రాబోతుందన్నారు. ఇంకా అదనంగా మరో రెండు అదనపు అంతస్తులకోసం ప్రతిపాధనలను సిద్ధం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాయిజన్ శేఖర్, మల్లికార్జున్ గౌడ్, ముత్యం రెడ్డి, రామకృష్ణ, విఠల్‌యాదవ్, నర్సింగ్‌రావు, అశోక్, కట్ట బుచ్చన్నగౌడ్, స్వామి, డిఈ రూపా, వర్క్‌ఇన్స్‌పెక్టర్ విజయ్ తధితరులు పాల్గొన్నారు.

### ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్‌కు సన్మానం : గుడ్ల శ్రీనివాస్

**సరూర్‌నగర్, జనవరి 20 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో నూతన ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కాశీవిశ్వనాథ్‌ను పలువురు నాయకులు సన్మానించి అభినందనలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గీతతో పాటు రవికుమార్ తదితరులు పిఎస్‌కు వచ్చి కాశీ విశ్వనాథ్‌ను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్పల్లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 20 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఎఇ కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం మధ్యాహ్నం 12:00 నుండి 2 గంటల వరకు, ఉదయం 11గంటల నుండి నవభారత్ ఫీడర్ పరిధిలోని నవభారత్, చెమ్వేద లేన్, ఎన్ఆర్‌బి పరిశ్రమ, అమృతజన్, దాని పరిసర ప్రాంతంలో చెట్ల కొమ్మలను కత్తిరించడంవల్ల విద్యుత్ సరఫరా ఉండదని ఎఇ బి.కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## కమిషనర్ రోనార్డ్ రాస్‌తో ఎమ్మెల్యే బేటి



జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్‌తో బేటి అయిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జనవరి 20 ప్రభాతవార్త :** జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనార్డ్ రాస్ తో శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. అలాగే మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులపై డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు హెచ్ బీ కాలని డివిజన్ పరిధిలోని కాలనీలకు బాక్స్ డ్రెయిన్ మంజూరు చేయాలని కోరుతూ అలాగే చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీ, బర్హాన్ కాలనీ స్టాంమ్ వాటర్ డ్రైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రబుదాస్, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్, గంధం నాగేశ్వర్ రావు, నేమూరి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనుల పర్యవేక్షణ : కార్పొరేటర్



సీసీ రోడ్డు పనులను అధికారులతో పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, జనవరి 20 ప్రభాతవార్త :** చిల్కానగర్ డివిజన్ కళ్యాణపురి కాలనీలో 80 లక్షల వ్యయంతో వేసిన సిసి రోడ్ పనులను జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లోని బస్తీలు, కాలనీలలో సీవరేజ్, స్ట్రామ్ వాటర్, డ్రైన్ పైపులైన్ల పనులు పూర్తయిన ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా నూతన సీసీరోడ్లు వేయిస్తున్నమన్నారు. అదేవిధంగా జిహెచ్‌ఎంసి ఎలక్షన్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అనంతరం కాలనీలో నూతన సీసీ రోడ్లు వేయించినందుకు కళ్యాణపురి కాలనీ అధ్యక్షులు శివరామరాజు, వికాస్, శశి వారి కార్యవర్గం కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఎదుల కొండల్‌రెడ్డి, కోకొండ జగన్, బాలు, శ్యామ్ కళ్యాణపురి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మిగడ్డలో భారీగా కూల్చివేతలు..
### ప్రభుత్వ స్థలాలు కొని రోడ్డున పడ్డ నిరుపేదలు



ప్రభుత్వ స్థలంలో భారీ కూల్చివేతలు చేస్తున్న రెవెన్యూ అధికారులు,పోలీసులు

**కుషాయిగూడ, జనవరి 20 ప్రభాతవార్త :** జమ్మిగడ్డ 199 సర్వేనెంబర్‌లో గల ప్రభుత్వ భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కాప్రా రెవెన్యూ సిబ్బంది పోలీసుల సహకారంతో చేపట్టిన భారీ అక్రమ కట్టడాల కూల్చివేతలో అనేక మంది నిరుపేదలు వీధినపడి లబోదిబోమన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని జమ్మిగడ్డ 199 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో కొందరు దళారులు నమ్మి కొనుగోలు చేసిన నిరుపేదల నిర్మించుకున్న రేకుల గదులను రెవెన్యూ సిబ్బంది 200 మంది పోలీసు బలగాలు జెసిబిలు అంబులెన్సు ఫైరింజన్లు ఏర్పాటుతో రెవెన్యూ సిబ్బంది శనివారం తెల్లవారుజామున చేపట్టిన భారీ కూల్చివేతల్లో నిరుపేద బాధితులు వీధిన పడ్డారు. ప్రతినిత్యం ఇళ్ళ నుండి సిద్ధ సేకరిస్తూ పైసా పైసా కూడా పెట్టుకుని దుర్భర జీవితాలను అనుభవిస్తున్న నిరుపేదలైన వారు కొందరి స్థానిక దళారుల మాటలు నమ్మి కొనుగోలు చేసిన స్థలంలో నిర్మించుకున్న రేకుల రూములను భారీ ఎత్తున కూల్చివేయడంతో ఇండ్లలో గల తమ సామాగ్రి పూర్తిగా ధ్వంసం అవడంతో అనేకమంది నిరుపేదలు వీధిన పడటం గమనార్హం. అక్రమనిర్మాణాలు చేపట్టి నెలలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు ఇండ్లలో నివసిస్తున్న నిరుపేదలను బయటకు రాగి శనివారం తెల్లవారు జామున నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం పట్ల బాధితులు లబోదిబోమంటున్నారు. తమకు న్యాయంచేసితమ నివాసాలను నిలబెట్టాలని ప్రార్థిస్తున్నారు. ప్రభుత్వ స్థలాలను రక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. దళారులను నమ్మి ప్రభుత్వ స్థలాలను కొనుగోలు చేయవద్దని అధికారులు స్పష్టం చేశారు. తమ నిర్మాణాలతో పాటు తమ ఇంట్లోని వస్తువులు వంట సామాగ్రి అంత ధ్వంసమై వీధిన పడ్డామని తమకు న్యాయం చేసి రక్షించాలంటూ నిరుపేద బాధితులు మొరపెట్టుకుంటున్నారు.

## రేపు ఛత్రపతి శివాజీ క్రీడా మైదానంలో అయోధ్య శ్రీ రామోత్సవ లక్ష దీపోత్సవం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వనిపల్లి తదితరులు

**వనస్థలిపురం, జనవరి 20 ప్రభాతవార్త :** అయోధ్య శ్రీరామజన్మభూమి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా వనస్థలిపురం శ్రీ ఎల్లమ్మదేవి ఆలయ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో ఛ త్రపతి శివాజీ గ్రౌండ్స్‌లో శ్రీరామోత్సవం, లక్ష దీపోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గడపగడపన, వాడవాడలో అంబరాన్నంటి సంబరాల ఉత్సవ కోలాహలానికి వనస్థలిపురం వేదిక కానుంది. ఈ సందర్భంగా వనస్థలిపురం వేద పండితులచే వేదఘోష, మహిళలచే లక్ష దీపోత్సవం, ఎస్‌కెఎన్ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నృత్య సంగీతం, వీర కరసేవకులకు సన్మానం, పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీ మధుసూదనానందసరస్వతి స్వామివారిచే దివ్య ఆశీస్సులు, తదితర పూజా కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరావు, నారాయణ రావు, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, సురేందర్‌జీ, శ్రీలక్ష్మీరాజేశ్వరి తెలిపారు.
**త్రినేత్రాంజనేయస్వామి ఆలయంలో...** సాహెబ్‌నగర్ త్రినేత్రాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ జన్మభూమి ప్రాణప్రతిష్ట సందర్భంగా పూజలు నిర్వహించబడతాయి. అనంతరం శ్రీరామ్ బిల్డర్స్ అధినేత గంగం ప్రేమ్‌నాథ్ ఆద్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించబడుతుందని తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటుకు అవసరమని చర్యలు తీసుకుంటామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా నిధులు, సిపిడి బడ్జెట్‌తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని శనివారం లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు విజయ రంగ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నూతన సంవత్సరం డైరీని ఎమ్మెల్యేకు అందజేశారు. కాలనీలో ఉన్న డ్రైనేజ్ సమస్యను గురించి వివరించారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్, స్థానిక పోలీసులతో మాట్లాడి సీసీ కెమెరాలు త్వరలో ఏర్పాటు చేసేందుకు హామీ ఇచ్చారని విజయరంగా తెలిపారు. డ్రైనేజ్ సమస్యను అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ మారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నోముల కృష్ణమూర్తిగౌడ్, సెక్రటరీ రేపల్లె ప్రభాకర్ పాల్గొన్నారు.

## రామ మందిర ప్రాణ ప్రతిష్ట పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న హనుమాన్ యువసేన అధ్యక్షులు యష్పాల్‌గౌడ్

**హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో హనుమాన్‌యువసేన అధ్యక్షులు యష్పాల్‌గౌడ్ ఆధ్వర్యంలో అయోధ్య రామ మందిరం ప్రాణప్రతిష్ట సందర్భంగా శనివారం పోస్టర్ విడుదల చేశారు. దశాబ్దాల హిందువుల కల 2 రోజుల్లో రామ్ మందిరంతో పూర్తవుతుందన్నారు. హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో మోహన్‌నగర్ బిజెపి కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకుడు మురళీధర్‌రావు, జిల్లా నాయకులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యువసేన నాయకులు కాట దాసుగౌడ్, రాజేందర్, కుల్‌కర్ణి భాస్కర్, కిరణ్, వినోద్ గౌరవ్, వెంకటేష్, అభిషేక్, అభినయ, సంపత్, వరుణ్, అవినాష్, యశ్వంత్, మల్లికార్జున్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుకు స్పెషల్ క్యాంపెయన్‌ను సందర్శించిన కలెక్టర్ శశాంక్

**తుర్కయంజాల్, జనవరి 20 ప్రభాతవార్త:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌లో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రామ్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు పేరు, డూప్లికేట్ ఓట్లు పేరు సవరించుట, అడ్రస్సు మార్పులు. ఈ నెల 22 వరకు అవకాశముందని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహిస్తామని, పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితాతో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. జనవరి 1నాటికి 18ఏండ్లు పూర్తయిన వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ దత్తు, ఆర్డీఓ అనంతరెడ్డి, కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.